క్లుప్తంగా

సచివాలయ ఉద్యోగికి డాక్టరేట్



విజయచంద్రను సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు, నాయకులు

నాగులుప్పలపాడు: మండలంలోని బీ నిడమానూరు గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీ గ్రేడ్–6 డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కావూరి విజయచంద్రకు డాక్టరేట్ దక్కింది. డిజైన్ ఆఫ్ రికన్ ఫిగరబుల్ మైక్రోస్ట్రిప్ ప్యాచ్ ఏంటెనా అనే అంశంపై జేఎన్టీయూ కాకినాడ వారికి పరిశోధనా పత్రాన్ని సమర్పించగా వారు విజయచంద్రకు ఈ నెల 3వ తేదీ డాక్టరేట్ అందించారు. ఈ సందర్భంగా బుధవారం బీ నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధ్యాపకులు, సచివాలయ ఉద్యోగులు, నాయకులు విజయచంద్రను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. స్థానిక నాయకుడు డాకా కృష్ణారెడ్డి, సర్పంచ్ వడ్డిముక్కల శ్రీను, సెక్రటరీ సుబ్రహ్మణ్యం, నాయకులు పరంధామిరెడ్డి, గంధ్ర రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సదస్సును విజయవంతం చేయాలి

ఒంగోలు సెంట్రల్: దళిత ఆదివాసి మేనిఫెస్టోపై దళిత బహుజన రిసోర్స్‌సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న జిల్లాస్థాయి సదస్సును విజయవంతం చేయాలని డీబీఆర్‌సీ రీజియన్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు కోరారు. సదస్సును ఒంగోలు ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని బహుజనుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల కోసం పనిచేస్తున్న వ్యక్తులు, సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. పలు అంశాలపై చర్చించి అజెండాను వివిధ రాజకీయ పార్టీల వద్దకు తీసుకెళ్తానని చెప్పారు.

ఉచిత ఆధార్ శిబిరం ప్రారంభం



ఆధార్ శిబిరాన్ని ప్రారంభిస్తున్న రవీంద్రరెడ్డి

ఈతముక్కల (కొత్తపట్నం): గిరిజనులు ఆధార్ మార్పులు చేసుకోవడానికి ఉచితంగా ఆధార్ శిబిరం ఏర్పాటు చేసినట్లు జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డి తెలిపారు. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ పి.జగన్నాథరావు ఆధ్వర్యంలో బుధవారం ఈతముక్కల సచివాలయం–2 పరిధిలో ఏర్పాటు చేసిన ఆధార్ శిబిరాన్ని రవీంద్రరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దానికి ఆధార్ కార్డు కావాలని కోరుతున్నారని, ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు తీసుకోవాలని సూచించారు. సంజీవయ్య యానాది కాలనీ, వెంకటేశ్వర కాలనీ పరిధిలోని గిరిజనులంతా ఆధార్ క్యాంప్‌ను ఉపయోగించుకోవాలని కోరారు. నూతన ఆధార్ కార్డులు, ఫోన్ నంబర్ లింక్ చేయడం, అడ్రస్‌లు మార్చుకోవడం వంటివి చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎల్.ఏడుకొండలు, ఎస్.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కె.కిరణ్ కుమార్, ఏ.నితిన్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పెదకొత్తపల్లి విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం వసంతకుమారి, పీడీ రాజ్యలక్ష్మి

మద్దిపాడు: మండలంలోని పెదకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సాఫ్ట్‌బాల్, నెట్‌బాల్ గేమ్స్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సాఫ్ట్‌బాల్ అండర్–14 విభాగంలో సీహెచ్ మస్తానమ్మ, రామతులసి, అండర్–17 విభాగంలో గోపాల్‌రెడ్డి, ఎం.చరణ్య ఎంపికయ్యారు. నెట్‌బాల్ అండర్–14 విభాగంలో సీహెచ్ మస్తానమ్మ, చరణ్‌సాయి ఎంపికవగా అండర్–17 విభాగంలో గోపాల్‌రెడ్డి, వరలక్ష్మి, చరణ్య ఎంపికయ్యారు. వీరు త్వరలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరుకానున్నారు. ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి రు తీసుకొచ్చినందుకు పీడీ రాజ్యలక్ష్మిని, విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎం కే వసంతకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

- ప్రజారోగ్యంపై సీఎం జగన్ ప్రత్యేక దృష్టిపై సర్వత్రా హర్షం
- చీమకుర్తి మున్సిపాలిటీలో 1,014 మంది రోగులకు ఉచిత వైద్యం, మందుల పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి



చీమకుర్తిలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి



బీ నిడమానూరులో వృద్ధురాలికి మందులు అందజేస్తున్న యాదాల అశోక్‌బాబు, నాయకులు

చీమకుర్తి: సంతనూతలపాడు, ఒంగోలు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడంపై ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. చీమకుర్తి మున్సిపాలిటీలో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి స్థానిక ప్రజలు భారీగా పాల్గొని వైద్య సేవలు పొందారు. మొత్తం 20 వార్డుల్లోని 8 సచివాలయాల పరిధిలో 1,014 మంది రోగులు వైద్య శిబిరంలో పాల్గొన్నట్లు మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజల సంపూర్ణ ఆరోగ్యంపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. ప్రజలంతా ఆరోగ్యంగా ఉన్నప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ప్రజలంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉచితంగా వైద్యసేవలతో పాటు మందులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యపరీక్షల అనంతరం రోగులకు బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డి చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. చీమకుర్తి ప్రభుత్వాస్పత్రులతో పాటు ఒంగోలు నుంచి స్పెషలిస్ట్ డాక్టర్లు కే వెంకటేశ్వరరెడ్డి, వై.మనోజ్ఞ, మైథిలి, తేజస్విని, సందీప్‌రెడ్డి, జే వెంకటేశ్వరరెడ్డి, నవీన్, అప్సర్ రోగులకు వైద్యపరీక్షలు చేశారు. వారం రోజులుగా చీమకుర్తిలోని 8 సచివాలయాల పరిధిలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటికి తిరిగి రోగులకు వైద్యపరీక్షలు చేసి అనారోగ్యంగా ఉన్న వారి వివరాలు నమోదు చేసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపాలిటీలోని 20 మంది కౌన్సిలర్లు, డాక్టర్ బీ జవహర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీకి పునర్జన్మనిచ్చింది సీఎం వైఎస్ జగన్...

ఆరోగ్యశ్రీకి జన్మనిచ్చింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అయితే.. పునర్జన్మనిచ్చింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆరోగ్యశ్రీ రాష్ట్ర స్పెషలాఫీసర్ డాక్టర్ యాదాల అశోక్‌బాబు అన్నారు. బుధవారం చీమకుర్తిలోని ప్రభుత్వ హైస్కూలు ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో గతంలో కేవలం 1,059 వ్యాధులకు చికిత్సకు అవకాశం ఉంటే.. వాటిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 3,257 వ్యాధులకు పెంచారని గుర్తు చేశారు. గతంలో 108 వాహనాలు ప్రమాదం జరిగిన వారి చెంతకు వెళ్లలేని దుస్థితిలో ఉండేవని, ఆరోగ్యశ్రీని పూర్తిగా చంద్రబాబు నిర్వీర్యం చేశారని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు మంచి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకురావడం జరిగిందని వివరించారు. ప్రతి మండలానికి ఒక 108 వాహనాన్ని కేటాయించటం ప్రజల పట్ల జగన్‌కు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. పేదలందరికీ ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో తాజాగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటికెళ్లి 15 రోజుల పాటు ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేసి ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాలకు తీసుకురావడం అభినందనీయమని ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లను అభినందించారు.

రుద్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం...

సంతనూతలపాడు మండలం రుద్రవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఓరుగంటి బలరామిరెడ్డితో కలిసి ఎంపీపీ బీ.విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ బుధవారం ప్రారంభించారు. మండలంలోని డాక్టర్లతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జగనన్నకు అండగా నిలుద్దాం...

మద్దిపాడు: ప్రజల కోసం నిత్యం పాటుపడుతూ అభ్యున్నతికి బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి జగనన్నకు అండగా నిలిచి మరో మారు ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అన్నంగిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంతో ఇళ్ల వద్దే డాక్టర్లు పరీక్షించి 104 వాహనాల ద్వారా ప్రతి గ్రామంలో వైద్యసేవలు అందిస్తున్నారని వివరించారు. తాజాగా మరో అడుగు ముందుకేసి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా స్పెషలిస్టు డాక్టర్లతో ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు అమలు చేసేందుకు సీఎం జగనన్న కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు మేలు చేయడానికి ఆయన సంకోచించకుండా ముందుకు సాగుతున్నారని కొనియాడారు. వైద్య రంగంలో తనదైన ముద్ర వేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 53 వేల మంది డాక్టర్లను నియమించి వారి ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారన్నారు. తదనుగుణంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పల్లపాటి లోకేశ్వరి అన్వేష్, ఎంపీటీసీ సభ్యురాలు రాయపాటి సుజాత రమేష్, నాయకులు గుడ్డపాతల రవి, వైస్ ఎంపీపీ పైడిపాటి వెంకట్రావు, బత్తుల శ్రీనివాసరావు, తేళ్ల పుల్లారావు, బొమ్మల దాసు, రామాంజనేయులు, దుడ్డు వినోద్, జయమ్మ, డాక్టర్లు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం...

నాగులుప్పలపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందుతోందని వైఎస్సార్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర స్పెషల్ ఆఫీసర్ యాదాల అశోక్‌బాబు తెలిపారు. బుధవారం మండలంలోని బీ నిడమానూరు గ్రామంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమం ద్వారా రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం జెడ్పీటీసీ యాదల భారతి, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, నాయకులతో కలిసి రోగులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డిముక్కల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు డాకా కృష్ణారెడ్డి, పులిచర్ల పరంధామిరెడ్డి, మారెడ్డి వీరారెడ్డి, గంధ్ర రమణారెడ్డి, ఎంపీడీవో జయమణి, ఈవోఆర్డీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలోనే కార్పొరేట్ వైద్యం...

ఒంగోలు రూరల్: గ్రామస్థాయిలోనే కార్పొరేట్ వైద్యం అందించడం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారానే సాధ్యమని ఒంగోలు ఎంపీడీవో పి.అజిత అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని దేవరంపాడు దళితవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడారు. గ్రామ సర్పంచ్ మహాలక్ష్మి తొలుత రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ నాయకులు రమణయ్య, నాగరాజు పర్యవేక్షించారు. డాక్టర్లు శ్రావణ్, ఆశా, రాజా, కళ్యాణ్ చక్రవర్తి, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్ ప్రసాద్ పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గీతా, ఎంపీహెచ్ఈవో కృష్ణారెడ్డి, ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, ఆశాలు, 104 సిబ్బంది అబూరి శ్రీనివాసులు, జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగా, సుమారు 200 మందికిపైగా రోగులు హాజరై వైద్యసేవలు పొందారు.

జగనన్న ఆరోగ్య సురక్షపై ప్రత్యేక దృష్టి సారించాలి...

కొత్తపట్నం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత సూచించారు. వివిధ రకాల పథకాలు, పనులపై పంచాయతీ కార్యదర్శులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ అక్టోబర్ 30 వరకు జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్యాంపు ముందురోజు చేయాల్సిన పనుల గురించి వివరించారు. మెడికల్ సిబ్బందికి కార్యదర్శులు సహకరించాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయానికి బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని, అందరూ యూనిఫాంలో రావాలని, జగనన్నతోడు, డిజిటల్ ఎక్నాలెడ్జ్‌మెంట్ పూర్తి చేయాలని సూచించారు. ఏపీ సేవా సర్వీసెస్‌కు సంబంధించి వచ్చిన పేమెంట్స్ ఏ రోజుకారోజు బ్యాంక్‌లో జమ చేయాలని వివరించారు. జగనన్న కాలనీలకు సంబంధించిన బేస్మెంట్ లెవల్, ఉన్న ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి గృహ ప్రవేశం చేయడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి ట్యాప్‌లను త్వరగా పూర్తి చేయించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



చీమకుర్తి వైద్యశిబిరంలో భారీగా పాల్గొన్న రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు



చీమకుర్తిలో మాట్లాడుతున్న ఆరోగ్యశ్రీ రాష్ట్ర స్పెషలాఫీసర్ డాక్టర్ యాదాల అశోక్‌బాబు



రుద్రవరంలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్



అన్నంగిలో మాట్లాడుతున్న పార్టీ నాయకులు, పాల్గొన్న ఎంపీడీఓ



కొత్తపట్నంలో సమీక్షిస్తున్న ఎంపీడీవో సుజాత



దేవరంపాడులో మెడికల్ క్యాంప్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో, ఎంపీటీసీ

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం

- చంద్రబాబు, జగన్ పాలనలను పోల్చి ప్రజలకు వివరిద్దాం
- వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని ఎందుకు చేసుకోవాలో ప్రజలకు వివరించాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు వైఎస్సార్ సీపీ శ్రేణులకు అవగాహన కల్పించారు. బుధవారం సాయంత్రం సంతనూతలపాడులో పార్టీ కన్వీనర్‌లు, సచివాలయ, జేసీఎస్ కన్వీనర్‌లు, గృహసారథులు, వలంటీర్లతో పాటు పార్టీలోని స్థానిక సంస్థల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనతో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనను పోలుస్తూ ప్రజలకు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 నుంచి రానున్న ఎన్నికల వరకు ఏమేం చేశారె, ఎవరెవరు ఎంతెంత లబ్ధిపొందారో గణాంకాలతో ఇంటింటికెళ్లి ప్రజలకు తెలియజేద్దామని అన్నారు. అదే సమయంలో 2014–19 కాలంలో సీఎంగా చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేకపోగా ప్రజలను ఎలా మోసం చేశారో తెలియజెప్పి ప్రతి ఇంటి మీద వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అందుకోసం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. దానికి సంబంధించి పార్టీ శ్రేణులు ఇంటింటికెళ్లి లబ్ధిదారులు, ప్రజలతో ఎలా మాట్లాడాలి, వారు చేయాల్సిన విధులను స్క్రీన్‌పై డిస్‌ప్లే చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ.విజయ, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, జేసీఎస్ కన్వీనర్ దుంపా యలమందారెడ్డి, నాయకులు గోలి తిరుపతిరావు, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కుమ్మూరి సుధాకర్, బొల్లినేని కృష్ణయ్య, పలు గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కొత్త కూరగాయల మార్కెట్ పరిశీలన



దుకాణాలను పరిశీలిస్తున్న మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: నగరంలోని కొత్త కూరగాయల మార్కెట్‌తో పాటు పరిసరాలను ఒంగోలు మేయర్ గంగాడ సుజాత బుధవారం పరిశీలించారు. నగర కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించిన మేయర్.. నూతనంగా ప్రారంభించిన మహిళా మార్ట్‌కు వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు. అదేవిధంగా రోడ్డు మీద ఉన్న నక్కలోళ్ల షాపులకు సంబంధించిన విషయాలపై కమిషనర్‌తో చర్చించారు. షాపుల నిర్వాహకులతో కూడా మాట్లాడారు. మేయర్ వెంట స్థానిక కార్పొరేటర్ బేతంశెట్టి శైలజ హరిబాబు పాల్గొన్నారు.

నేడు కర్నూలు రోడ్డులో విద్యుత్ సరఫరా నిలిపివేత

ఒంగోలు సబర్బన్: నగరంలోని కర్నూలు రోడ్డు, పరిసర ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఒంగోలు డీఈఈ వినయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కర్నూలు రోడ్డుతో పాటు ఎన్‌జీఓకాలనీ, చంద్రయ్యనగర్, ఫుడ్ కాంప్లెక్స్, వెంకటేశ్వరకాలనీ, సరస్వతి శిశుమందిర్, ఓల్డ్ బైపాస్ రోడ్డుతో పాటు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

శానిటరీ సిబ్బంది విధిగా హాజరుకావాలి

- నగరంలో పారిశుధ్య పనులను పరిశీలించిన కమిషనర్



గానుగపాలెం సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్

ఒంగోలు సబర్బన్: నగరపాలక సంస్థ డివిజన్–4లో మస్టర్ ఆఫీసును కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు బుధవారం తెల్లవారుజామున ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజువారీ శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా పారిశుధ్య కార్మికులు విధుల్లోకి రాగానే మొదట మస్టర్ నమోదు చేస్తారు. మస్టర్ నమోదైన తర్వాత ఎంతమంది విధుల్లో ఉంటున్నారు, ఎంత మంది వెళ్లిపోతున్నారన్న అంశంపై కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం కౌన్సిల్ సమావేశంలో శానిటేషన్ సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని పలువురు కార్పొరేటర్లు ప్రస్తావించారు. అందులో భాగంగా మస్టర్ నమోదును పరిశీలిస్తే వాస్తవాలు ఏమటనేది అర్థమవుతాయని కమిషనర్ మస్టర్ ఆఫీసును పరిశీలించారు. విధులకు హాజరుకాని సిబ్బందికి గైర్హాజరును మస్టర్ రికార్డుల్లో సిబ్బందిచే నమోదు చేయించారు. అనంతరం కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. విరాట్‌నగర్ కార్పొరేటర్‌తో కలిసి పర్యటించి పారిశుధ్యంపై స్థానికులతో మాట్లాడారు.

గానుగపాలెం అడ్మిన్‌కు షోకాజ్ నోటీస్...

నగరంలోని గానుగపాలెం వార్డు సచివాలయ అడ్మిన్‌కు కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు బుధవారం షోకాజ్ నోటీస్ జారీ చేశారు. సచివాలయానికి వచ్చిన అడ్మిన్.. వేరే విధులకు హాజరు కావడాన్ని కమిషనర్ సీరియస్‌గా తీసుకున్నారు. అదేవిధంగా ఎమినిటీస్ సెక్రటరీకి కూడా షోకాజ్ నోటీస్ జారీ చేశారు. సచివాలయానికి ఏకరూపు దుస్తులు ధరించకుండా విధులకు హాజరైన సిబ్బందికి చార్జ్ మెమోలు కూడా జారీ చేశారు. 23వ డివిజన్ గానుగపాలెం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్.. సిబ్బంది హాజరు, మూవ్‌మెంట్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. సచివాలయ పనివేళల్లో సమయానికి హాజరుకాని వెల్ఫేర్, ప్లానింగ్ సెక్రటరీలకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సచివాలయ విధుల్లో భాగంగా బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో సిబ్బంది నమోదు చేయాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎల్ రిజిస్టర్, స్పందన రిజిస్టర్లను పరిశీలించి స్పందనలో అర్జీలిచ్చిన వారితో నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదు స్టేటస్ గురించి అడిగి తెలుసుకున్నారు.

సాంకేతికతపై పట్టు సాధించాలి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కాలేజీ ప్రతినిధులు

ఒంగోలు సెంట్రల్: సాంకేతికతపై పట్టు సాధిస్తే విజయం తథ్యమని పేస్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. స్థానిక పేస్ కళాశాలలో ఈఈఈ విద్యార్థులకు టెక్ మారథాన్–23 కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈఈఈ క్విజ్ సబ్ సెక్షన్ హెడ్ హిమబిందు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైబ్రెట్ టెక్నాలజీ గురించి ఫణీంద్ర, ఆర్.ప్రభు కళ్యాణ్ ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవీకే మూర్తి, స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ వీరాంజనేయులు, డీన్ అకడమిక్స్ అప్పారావు, ఏవో రమణ, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ రూప ఆకేష్, ఈఓ రాజశేఖర్ పాల్గొన్నారు.